JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 14-04-2026
Medchal - Malkajgiri । Tuesday 14-04-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 317
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 317 । Pages : 8 । ₹: 5




## అతిపెద్ద నిర్ణయాన్ని తీసుకోబోతున్నాం

- ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళన్ లో మోదీ
- మహిళా రిజర్వేషన్ల బిల్లును 21వ శతాబ్దపు అత్యంత ప్రముఖ నిర్ణయాల్లో ఒకటి
- మహిళా సాధికారత చట్టాన్ని 2029 నాటికి అమలు చేయాలని ప్రజాప్రతినిధుల నుండి ఏకగ్రీవ డిమాండ్ వచ్చింది



జయభేరి, న్యూఢిల్లీ :

దేశ రాజధాని వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. త్వరలో అతిపెద్ద చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకోబోతోన్నామని అన్నారు. 21వ శతాబ్దంలో తీసుకున్న నిర్ణయాల్లో ఒకటిగా చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఇది దేశాభివృద్ధికి మరింత ఊపునిస్తుందని, మహిళల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచుతుందని ఆయన తేల్చి చెప్పారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలను మలుపు తిప్పుతుందని అన్నారు. ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళన్ లో మోదీ మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును 21వ శతాబ్దపు

## నమిత్ శర్మ.. కథ చాలా ఉంది..

- కృత్రిమ మేధ సహాయంతో ఇతడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. హోం శాఖ మంత్రి అమిత్ షా.. ఐసీసీ ఛైర్మన్ జై షాతో ఫోటోలు
- నమిత్ శర్మ మాటలను పూర్తిగా నమ్మిన రోహిత్ రెడ్డి పలు సంస్థలలో పెట్టుబడులు
- ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను పోలీసులు విచారించే అవకాశం



జయభేరి,హైదరాబాద్, ఏప్రిల్ 13 :

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మాదక ద్రవ్యాల పార్టీ జరిగింది ఈ సంఘటన తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారిస్తోంది. ఈ క్రమంలో ఈ కేసుకు సంబంధించిన అనేకమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు నమిత్ శర్మ.. పోలీసులపై కాల్పులకు పాల్పడ్డాడు. నమిత్ శర్మది ఢిల్లీ. ఇతడు ఒక వ్యాపారి. కృత్రిమ మేధ సహాయంతో ఇతడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. హోం శాఖ మంత్రి అమిత్ షా..

...మిగతాది 2 లో






# మమ్మల్ని ఎలా శిక్షిస్తారు..?

- 50 శాతంతో పెరగనున్న అంతరం
- దక్షిణాదిని ద్వితీయ శ్రేణిగా మార్చే యత్నం
- బిల్లును ఎలా ఆమోదిస్తారో చూస్తాం
- మహిళలకు ఓటుహక్కు కల్పించింది కాంగ్రెస్సే
- మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రాజకీయ కుట్ర: సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

జయభేరి,హైదరాబాద్, ఏప్రిల్ 13 :

నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు పైన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రం హడావుడి చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన ను రెండింటిని ఒకటిగా చూపించి ప్రతిపక్షాలు సహకరించడం లేదని ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. ఈ రెండు అంశాలు ఒకదానికి ఒకటి సంబంధం లేనివని తెలిపారు. "రెండింటిని విడదీసి వేరు వేరుగా చర్చించి అమలు పైన విధివిధానాలపైన ఒక సూచన చేస్తున్నాను. రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. అప్పటికి ప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభ స్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగ బద్దమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించింది. మహిళల నాయకత్వంలో పనిచేసిన పార్టీ కాంగ్రెస్. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చారు" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు. అప్పుడు రాజ్యసభ లో ఆమోదించారు. బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదు. ఇంత కాలం మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చింది. 2026 తర్వాత జనాభా లెక్కల తర్వాత గెజిట్

## రాజ్యసభకు ఊహించని అభ్యర్థులు
# జనసేన నుంచి ఆయనే..!!

- మూడు పార్టీలు సీట్లను పంచుకోవటం పైన లెక్క ఖరారైంది

జయభేరి,విజయవాడ, ఏప్రిల్ 13 :



ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. 2029 ఎన్నికలే లక్ష్యంగా పార్టీ లు పావులు కదుపుతున్నాయి. కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కూటమి పార్టీలు రాజ్యసభ అభ్యర్థుల ఖరారు పైన ఒక అంచనాకు వచ్చాయి. ఏపీ నుంచి ఖాళీ అవుతున్న నాలుగు రాజ్యసభ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. అందులో మూడు పార్టీలు సీట్లను పంచుకోవటం పైన లెక్క ఖరారైంది. అదే విధంగా అభ్యర్థులు దాదాపు ఫిక్స్ అయ్యారు. ఏపీ నుంచి రాజ్యసభలో నాలుగు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఈ నాలుగు సీట్లు కూటమి కే దక్కనున్నాయి. దీంతో.. ఈ నాలుగు సీట్లలో రెండు టీడీపీ, బీజేపీ జనసేన చెరో సీటు దక్కేలా నిర్ణయానికి వచ్చారు. ప్రస్తుతం వైసిపి నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆళ్ల అయోధ్యరామి రెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని, టిడిపి నుంచి సానా సతీష్ పదవీ కాలం వచ్చే జూన్ 21తో ముగియనుంది. వీరిలో టీడీపీకి దక్కే రెండు స్థానాల్లో

...మిగతాది 2 లో

## ఎల్పీజీ కష్టాలకు చెక్

- 24 గంటల్లోనే వాట్సప్ ద్వారా అనుమతులు ఇచ్చేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ఏర్పాట్లు




జయభేరి,హైదరాబాద్, ఏప్రిల్ 13 :

పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఎల్పీజీ సరఫరాలో తలెత్తే ఇబ్బందులను అధిగమించడానికి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పైపుల ద్వారా సహజ వాయువు పంపిణీని ప్రభుత్వం వేగవంతం చేసింది. గోదావరి బేసిన్ నుంచి పూడూరు ప్లాంట్ ద్వారా గ్యాస్‌ను తీసుకుని ఇళ్లకు సరఫరా చేసేందుకు భాగ్యనగర్, మెగాసిటీ గ్యాస్ ఏజెన్సీలు సిద్ధమవుతున్నాయి. పైప్‌లైన్ల నిర్మాణానికి 24 గంటల్లోనే వాట్సప్ ద్వారా అనుమతులు ఇచ్చేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఇరాన్‌ఇజ్రెయిల్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో ప్రస్తుతం గ్యాస్ కొరత ఏర్పడింది. బుక్ చేసిన నెల రోజులకు కూడా సిలిండర్ దొరకని పరిస్థితి. గ్యాస్ కోసం ఏజెన్సీల ముందు బారులు తీరుతున్నారు. మారుతున్న అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ఇంధన భద్రతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం ఎల్పీజీ సరఫరాకు ఆటంకాలు కలగకుండా ఉండేందుకు.. పైపుల ద్వారా సహజ వాయువును నేరుగా ఇళ్లకు సరఫరా చేయాలని

...మిగతాది 2 లో

## ఇరాన్ నౌకలు బయటికొస్తే పేల్చేస్తాం

- పోప్ బలహీనుడు..ట్రంప్ అంటే భయంలేదు
- పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకున్న 15 భారత నౌకలు



జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:

హోర్ముజ్ జలసంధిలో సోమవారం సాయంత్రం దిగ్బంధం మొదలైందని ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ ప్రపంచ దేశాలను బ్లాక్‌మెయిల్ చేయకుండా, దోపిడీ చేయకుండా ఉండేందుకే ఈ దిగ్బంధం చేపట్టామని తెలిపారు. ‘‘ఇరాన్ నౌకాదళాన్ని నాశనం చేశాం. 158 ఇరాన్ నౌకలు సముద్రం అడుగుకు చేర్చాం.మాకు పెద్దగా ముప్పేమీ కలిగించవన్న భావనతో ఇరాన్‌కు చెందిన కొన్ని చిన్న ఫాస్ట్ అటాక్ నౌకలను మాత్రం వదిలిపెట్టాం. ఇప్పుడు ఆ నౌకలేవైనా మా దిగ్బంధంవైపు వస్తే వెంటనే పేల్చేస్తాం’’ అని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి అత్యధికంగా శనివారం 34 నౌకలు హోర్ముజ్ దాటాయని చెప్పారు. శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరాన్ ఆరాటపడుతోందని, పాకిస్థాన్‌లో చర్చల తర్వాత దీనిపై పలుమార్లు సంప్రదింపులు జరిపిందని తెలిపారు.

**పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకున్న 15 భారత నౌకలు**

హోర్ముజ్ జలసంధి మూసివేతకు ముందు 25 భారత నౌకలు పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ఉండిపోయాయని అధికార వర్గాలు వెల్లడించాయి. క్రమంగా అందులో 10 నౌకలు హోర్ముజ్‌ను దాటి రాగా, మిగతావి అక్కడే చిక్కుకుపోయాయని తెలిపాయి. అందులో ఒక డ్రెడ్జింగ్ నౌక, మరో రసాయనాల నౌకతోపాటు ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ, చమురు ట్యాంకర్లు, కంటైనర్ షిప్‌లు ఉన్నాయని వెల్లడించాయి. ఇప్పుడు అమెరికా కూడా హోర్ముజ్ దిగ్బంధానికి దిగడంతో.. ఆ నౌకలు ఎప్పుడు తిరిగి వచ్చేదీ స్పష్టత లేకుండా పోయిందని పేర్కొన్నాయి.

## మలుపులు తిరుగుతున్న మంగ్లీ కేసు

- పాటే నా ప్రాణం.. నన్ను రోడ్డుకు లాగకండి : సింగర్ మంగ్లీ



జయభేరి,హైదరాబాద్, ఏప్రిల్ 13 :

సింగర్ మంగ్లీపై ఫిర్యాదు చేసేందుకు లాయర్ సుబ్బారావు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా హైడ్రామా చోటుచేసుకుంది. ఆల్కహాల్ తాగి వచ్చాడని అనుమానంతో సుబ్బారావుకు పంజాగుట్ట సీఐ బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయించారు. రీడింగ్ 27 పాయింట్లు రాగా, మోతాదులోపు ఆల్కహాల్ తీసుకున్నట్టు నిర్ధారణ అయింది. అయితే తాను రాత్రి మద్యం సేవిస్తే ఉదయం పీఎస్‌కు వచ్చిన తనకు బ్రీత్ అనలైజర్

...మిగతాది 2 లో

# రోడ్డు భద్రతపైన అవగాహన పెంచడం అవసరం

■ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 13:




ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. సోమవారం యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరైవ్ అలైవ్,రోడ్డు భద్రతపైన యాదగిరిగుట్ట డీఎస్పీ శ్రీనివాస్ నాయుడుతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయని, ముఖ్యంగా నిర్లక్ష్యం, అధిక వేగం, హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నామని, ప్రాణం విలువైనదని, మీ కుటుంబానికి మీరు అవసరం అనే సందేశంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలన్నారు. యువత ముఖ్యంగా వేగానికి లోనుకాకుండా బాధ్యతతో డ్రైవింగ్ చేయాలని,మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని హెచ్చరించారు.



ప్రభుత్వం ప్రజల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటుందని,అందులో భాగంగానే హెల్మెట్‌లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామాల్లో కూడా రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం చాలా అవసరమని చెప్పారు. అనంతరం సైదాపురం గ్రామ సర్పంచ్ కన్నాయి రోజాదర్శన్,ఉప సర్పంచ్ దుంబాల వెంకట్‌రెడ్డి,బీర్ల శంకర్‌లు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు భాస్కర్,శంకర్ గౌడ్,ట్రాఫిక్ సీఐ ఎల్లగొండ కృష్ణ, యాదగిరిగుట్ట తహశీల్దార్ గణేష్‌నాయక్,ఎంపీడీవో నవీన్‌కుమార్, సైదాపురం గ్రామ సర్పంచ్ రోజాదర్శన్, ఉప సర్పంచ్ దుంబాల వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ రోజా, పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైదాపురం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..**

యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి గిట్టుబాటు ధర తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నాగిరెడ్డి, తహశీల్దార్ గణేష్‌నాయక్, ఎంపీడీవో నవీన్‌కుమార్, సైదాపురం గ్రామ సర్పంచ్ రోజాదర్శన్, ఉప సర్పంచ్ దుంబాల వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ రోజా తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత మనందరి బాధ్యత

■ సర్పంచ్ గుర్రాల స్వతంత్ర

జయభేరి, సైదాపూర్ :

సైదాపూర్ మండలంలోని ఆకునూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆకునూరు గ్రామం సర్పంచ్ గుర్రాల స్వతంత్ర మాట్లాడుతూ ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి అని మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ పొల్యూషన్ వివిధ పత్రాలు ఉంచుకోవాలి అని రోడ్డు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి అని హెల్మెట్ లేక వాహనాలు నడిపితే ఆక్సిడెంట్ అవుతుంది అని మద్యం సేవించి వాహనాలు నడిపిన ప్రాణాలు కోల్పోవడమే కాక మీ కుటుంబ సభ్యులను ఎక్కడ కానీ వారిని చేస్తారా అని ప్రజలకు తెలిపారు వాహనాలు నడిపేటప్పుడు మీ కుటుంబ సభ్యులు ఉన్నారు అని ఆలోచించి వాహనాలు నడపాలి అని అతివేగంగా వాహనాలు నడపకూడదు అని ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామం సర్పంచ్ గుర్రాల స్వతంత్ర, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తాటి పెల్లి శ్రీనివాస్ రెడ్డి,హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, వార్డ్ సభ్యులు కొల్ల రాజిరెడ్డి, మామిడి సురేష్‌నాగిరెడ్డి పెద్ద సంపత్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ రమ, అల్లి, పరశురాములు, ఏఎన్ఎం రాణి, ఇందిరా, శ్యామల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

■ ఎస్సై రూపాశ్రీ



జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 13 :

మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని,తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని యాదగిరిగుట్ట ఎస్సై రూపాశ్రీ సూచించారు.సోమవారం యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డులో 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ కాటబత్తిని స్వప్న ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, తమ ప్రాణాలతో పాటు ఇతర ప్రాణాలను కాపాడాలని సూచించారు. అనంతరం 4వ వార్డ్ కౌన్సిలర్ కాటబత్తిని స్వప్నఆంజనేయులు మాట్లాడుతూ గాంధీనగర్ నుండి యాదగిరి పల్లి వరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని తెలిపారు. అనంతరం నాలుగో వార్డు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నాగేందర్, ములుగు నరసింహ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్‌పై ఏఐ టెక్నాలజీతో పాట

ఎలగొండ రూవిన్ సాయి




జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 13 :

ఏఐ టెక్నాలజీతో హెల్మెట్‌పై పాటను ఎనిమిదో తరగతి విద్యార్థి రూపొందించాడు. పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరేవ్ అండ్ అలీవ్ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ కుమారుడు రూవిన్ సాయి హెల్మెట్‌పై పాటను రూపొందించాడు. పాటను భువనగిరి ట్రాఫిక్ డివిజన్ డీఎస్పీ ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాట చాలా బాగుందని రూవిన్ సాయిని అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ,భువనగిరి ట్రాఫిక్ సిఐ మధుసూదన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

■ 1992 బ్యాచ్ సివిల్ కానిస్టేబుల్ ఆర్థిక సహాయం



జయభేరి, పరకాల, ఏప్రిల్ 13:

సోమవారం పరకాల పట్టణానికి చెందిన దుబాసి కొండయ్య 1992 సివిల్ కానిస్టేబుల్ యొక్క దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా 92బ్యాచ్ కానిస్టేబుల్ మిత్రులు కొండయ్య కుటుంబానికి 50,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సివిల్ కానిస్టేబుల్ బ్యాచ్ మేట్స్ అయిన గిన్నారపు సదయ్య, అశోక్, రవుఫ్ సాంబయ్య, సోమలింగం, విజేందర్, వివేక్ తదితర బ్యాచ్ మేట్స్ పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలో విద్యార్థిని అభిలాష ప్రతిభ

జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 13 :

యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఆరె అభిలాష ఇంటర్ పరీక్షలో మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబర్చింది. యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఆరె అభిలాష హెచ్‌ఈసీ గ్రూప్‌లో 958 మార్కులు సాధించింది. యాదగిరిగుట్ట మండల వ్యాప్తంగా మంచి మార్కులు సాధించిన ఆరే అభిలాషను జూనియర్ కళాశాల లెక్చరర్ బృందం అభినందించింది. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని, తల్లిదండ్రులకు,పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఇంటర్లో అత్యధిక మార్కులు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణానికి చెందిన కర్నాటి పురుషోత్తం రాజ్యలక్ష్మి దంపతుల కుమార్తె కర్నాటి తన్మయ 20252026 ఇంటర్ మొదటి సంవత్సర పరీక్ష ఫలితాల్లో బైపీసీ విభాగంలో 436/440 సాధించింది ఇంటర్ దీక్ష జూనియర్ కళాశాల ఉప్పల్ విద్యను అభ్యసించి విజయమును సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అధ్యాపక బృందం విద్యార్థినికి అభినందనలు తెలియజేసినారు. ఈ ఉత్తమ ఫలితాలను సాధించిన తన్మయ కి తల్లిదండ్రులు బంధుమిత్రులు అభినందనలు తెలియజేసినారు.

## 12 ఏళ్లుగా హెల్మెట్ అలవాటు

■ ఈ రాములు అందరికీ ఆదర్శం


జయభేరి, మెదక్ :

నంద గోకుల్ గ్రామానికి చెందిన 80 ఏళ్ల రాములుగత 12 ఏళ్లుగా ప్రతి ప్రయాణంలో హెల్మెట్ ధరిస్తూ గ్రామస్థులకు ప్రేరణగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అయనను సన్మానించి అభినందించారు. ప్రాణరక్షణలో హెల్మెట్ కీలకం - ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుందామని అన్నారు.

# రామలింగేశ్వరుడికి అభిషేకాలు

■ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి నిత్య రాబడి రూ.35.18 లక్షలు


జయభేరి, యాదగిరిగుట్ట :



తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి కొండపైన కొలువైన శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం శివుడికి ప్రీతికరమైన రోజు కావడంతో రామలింగేశ్వరుడికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**శ్రీనార సింహుడికి నిత్య పూజలు..**

శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. సోమవారం తెల్లవారు జామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం,నిత్య కల్యాణం, నిత్య బ్రహ్మోత్సవం, వెండి జోడి సేవ, స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణ స్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీలక్ష్మి నర సింహ స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**శ్రీనారసింహుడి నిత్యరాబడి..**

శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా సోమవారం రూ.35,18,704 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.1,49,700, బ్రేక్ దర్శనం ద్వారా రూ.1,55,400, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాల ద్వారా రూ.1,37,000, వీఐపీ దర్శనం ద్వారా రూ.3,58,950, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.2,73,000, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.52,200, ప్రసాద విక్రయం ద్వారా రూ.7,24,950, కల్యాణకట్ట ద్వారా రూ.60,000తో పాటు వివిధ శాఖలు,పాతగుట్ట ఆలయం ద్వారా ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# టైగర్ జీవ అక్షర యజ్ఞం
# పుట్టినరోజున విద్యార్థులకు అండగా

■ అక్షర కానుకతో పుట్టినరోజు వేడుకటైగర్ జీవ సేవా గుణం

జయభేరి, డిండి :



తమ కళా నైపుణ్యంతో, కవిత్వంతో సమాజానికి మేలుకొలుపునిచ్చే ప్రముఖ ఆర్టిస్ట్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత శ్రీ సలికినేని జీవ (టైగర్ జీవ) తన 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఆడంబరాలకు దూరంగా, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలనే ఉద్దేశంతో తవకలాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షర కానుకను అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. తవకలాపురం గ్రామ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో టైగర్ జీవ గారు స్వయంగా పాల్గొని, 5000/ విలువైన నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు ఇతర స్టేషనరీ సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ డి. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, జీవ కేవలం గొప్ప కళాకారుడనే కాకుండా, విద్య విలువ తెలిసిన వ్యక్తి అని తెలిపారు. జీవ సేవా దృక్పథం ఇతర దాతలకు స్ఫూర్తినిస్తుందని కొనియాడారు. తన పుట్టినరోజున విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించడం ఆయన సంస్కారానికి నిదర్శనం అని ప్రశంసించారు. సామాజిక సేవలో ముందుంటున్న జీవ ని ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కళాకారుడిగా ఎన్నో శిఖరాలను అధిరోహించిన సలికినేని జీవ , తన 50వ పుట్టినరోజును ఇలా చిన్నారుల నవ్వుల మధ్య జరుపుకోవడం అందరినీ ఆకట్టుకుందని చెప్పారు. అనంతరం పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు టైగర్ జీవ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, పరమేశ్వరి, ఎల్లయ్య, సుభాని, రమేష్ ప్రసాద్ పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంధకారంలో ఎల్లంపేట్ స్మశానవాటిక

■ **సెల్ ఫోన్ ఫ్లాష్ లైట్‌ల సహాయంతో అంత్యక్రియలు**

**జయభేరి, మేడ్చల్ :**


"పేరు గొప్ప.. ఊరు దిబ్బ" అన్నట్లుగా ఉంది మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ మున్సిపాలిటీ దుస్థితి. పేరు కు మాత్రం మున్సిపాలిటీ కానీ ప్రజలకు మౌలిక సదుపాయాలు విషయలో పల్లెటూరును తెగలపిస్తుంది. ఒకవైపు ప్రభుత్వం ప్రజాపాలన 'ప్రగతి ప్రణాళిక' పేరిట 99 రోజుల కార్యాచరణ ను అమలు చేస్తున్న ఎల్లంపేట్ మున్సిపాలిటీ లో మాత్రం అలాంటి ప్రభుత్వ కార్యక్రమాల అమలు కానరావడం లేదు. ఎల్లంపేట్ స్మశాన వాటికలో విద్యుత్ లైట్లు వెలగకపోవడం వల్ల మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో అంత్యక్రియలు నిర్వహించాల్సిన పరిస్థితుల్లో సరియైన వెలుతురు లేకపోవడంతో చీకటిలోనే కర్మకాండలు చేయాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్మశాన వాటికలో ఉన్న విద్యుత్ స్తంభాలకు కరెంటు తీగలు తెగిపోవడం వల్ల ఎల్లంపేట్



స్మశాన వాటికను పూర్తిగా అంధకారం ఆవహించింది. దీంతో చీకటిలో దహణసంస్కారాలు నిర్వహించడం పెద్ద సవాలుగా మారుతోందని మృతుల కుటుంబాలు, బంధువులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన కుమ్మరి బాలేష్ (43) రోడ్డు ప్రమాదంలో మరణించడంతో సోమవారం అంత్యక్రియలు చేశారు. దహణసంస్కారాలకు ఆలస్యం అవ్వడం వల్ల స్మశానవాటికలో సరైన లైట్లు లేక చివరకు మృతుడి బంధువులు మొబైల్ ఫోన్ ఫ్లాష్ లైట్‌ల సహాయంతో అంత్యక్రియలు పూర్తి చేయాల్సిన దౌర్భాగ్యపు పరిస్థితి ఎల్లంపేట్ స్మశాన వాటికలో నెలకొందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మూడు రోజులలో 50 గొర్రెలు మృతి

**జయభేరి, చందంపేట :**



చందంపేట మండలం కచరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఊరబాయి తండాలో విషాదం చోటుచేసుకుంది. తండాకు చెందిన రామావత్ హనుమా తండ్రి: బిచియా చెందిన ఒకే గొర్రెల దొడ్డిలో గత మూడు రోజుల వ్యవధిలో అంతుచిక్కని వ్యాధి సోకి సుమారు 50 గొర్రెలు మృతి చెందాయి. రైతు కూలి గొర్రెల కాపరి అయిన హనుమా కుటుంబం ఈ ఘటనతో తీవ్ర ఆవేదనకు గురైంది. జీవనాధారంగా ఉన్న గొర్రెలు ఒక్కసారిగా చనిపోవడంతో కుటుంబం అయోమయంలో పడిపోయింది. సుమారు రూ.10 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా. చనిపోయిన గొర్రెలను పొలంలోనే వదిలి, కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. ఈ ఘటనతో తండా వాసులందరూ దిగ్భ్రాంతికి గురై, విషాదంలో మునిగిపోయారు. మారుమూల ప్రాంతమైన ఈ తండాకు వెంటనే పశువైద్య సేవలు అందించి, వ్యాధి కారణాలను గుర్తించాలని, అలాగే నష్టపోయిన రైతును ప్రభుత్వం తక్షణం ఆర్థికంగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

■ **అడిషనల్ ఎస్పీకి వినతి పత్రం అందజేసిన సేవా సంస్థ అధ్యక్షురాలు మడక శివపార్వతి**

**జయభేరి, పరవాడ:**



తరచూ ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న లంకెలపాలెం జంక్షన్ లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అడిషనల్ ఎస్పీకి సోమవారం సంరక్షణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు మడక శివ పార్వతి వినతిపత్రం అందజేశారు. అతిపెద్ద నాలుగు రోడ్ల కూడలి అయిన లంకెలపాలెం జంక్షన్ లో ప్రమాదాలు జరగడానికి కారణాలపై పరిశీలన చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా గాజువాక నుండి అనకాపల్లి వైపు వచ్చే ఫ్రీ లెఫ్ట్ ను పెంచాలని, ఉదయం సాయంత్రం వేళల్లో అనధికారిక పార్కింగ్ లను అరికట్టాలని ఆమె వినతి పత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా లంకెలపాలెం జంక్షన్ లో రద్దీకి తగ్గట్టుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని పెంచాలని, ఫార్మా బస్సుల వేగ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని, బొగ్గు మరియు ఫ్లైయాష్ లారీల రవాణాకు సమయపాలన ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బంతి కోరు గోవిందరాజు, తెలుగుదేశం నాయకులు కర్రి ప్రసాద్, ఆరి రవికుమార్, మడక తనూ రాజ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ సరఫరాకి అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ పనులు ప్రారంభం

■ **పరవాడ ఫీడర్లకు అండర్ గ్రౌండ్ విద్యుత్ సరఫరాకు పనులు ప్రారంభించిన అధికారులు**

**జయభేరి, పరవాడ:**



పరవాడ ప్రాంత పారిశ్రామిక అవసరాల ను దృష్టిలో ఉంచుకుని ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ సరఫరా వ్యవస్థలో కీలక మార్పులు చేపట్టింది. రెండు ప్రధాన 33 కేవీ ఫీడర్లైన జేఎన్‌పీసీ2 మరియు ఐడీఏ పరవాడ ఫీడర్లకు అండర్ గ్రౌండ్ కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరాను సోమవారం అధికారులు ప్రారంభించారు.ఏపీ ఈపీడీసీఎల్ ఎస్.ఈ జి. ప్రసాద్ ఈ నూతన వ్యవస్థను అధికారికంగా ప్రారంభించి, దీని ద్వారా మరింత పటిష్టమైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గాలివానల సమయంలో విద్యుత్ వైర్లు తెగిపోవడం,షార్ట్ సర్క్యూట్ వంటి సమస్యలు లేకుండా నిరంతర సరఫరా అందించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం.ఈ కార్యక్రమంలో ఈఈలు మురళీకృష్ణ,గౌరీ ప్రసాద్, డీఈఈలు కాశీబాబు, కనకారావులతో పాటు ఏఈలు సాయి శేషు, శ్రీనివాసరావు,మనోజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుతో పరవాడ పారిశ్రామిక వాడలోని పరిశ్రమలకు విద్యుత్ గ్రిడ్ సమస్యలు తగ్గి ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ చర్యతో విద్యుత్ వినియోగదారుల కు మరింత భద్రత,నాణ్యత చేకూరనుందని అధికారులు ఆకాంక్షించారు.

## రంగారెడ్డి జిల్లాలో రైతుల ధర్నా

■ **గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళన**

**జయభేరి, రంగారెడ్డి :**

జిల్లా హైదర్‌గూడలో "న్యాయం కోసం పోరాటం" పేరుతో మూసీనది వెంట భూములు కోల్పోతున్న రైతులు ధర్నా చేపట్టారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కారణంగా తమ భూములు కోల్పోతున్నామని ఆరోపిస్తూ మూసీ రివర్ బాధితులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 68 కుటుంబాలకు చెందిన సుమారు 32 ఎకరాల భూములు ప్రభావితమవుతున్నాయని రైతులు తెలిపారు. తగిన నష్టపరిహారం లేకుండా భూములను స్వాధీనం చేసుకోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా కు బీజేపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, BRS రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి హాజరై రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూములను తీసుకుని పెద్దలకు కట్టబెట్టే విధానాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. రోడ్ల అభివృద్ధి వంటి ప్రజా అవసరాల కోసం భూములు తీసుకోవడంపై అభ్యంతరం లేదని, కానీ రైతుల భూములను ఇతర ప్రయోజనాల కోసం వినియోగించడం సమంజసం కాదన్నారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో భూములు తీసుకుంటే, నిజమైన అభివృద్ధి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమి కోల్పోయిన రైతులకు పరిహారంగా రాజేంద్రనగర్ లో నే భూమి ఇవాలని వారు కోరారు.




## నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటన

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) మంగళవారం ఆయా గ్రామాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 10 గంటలకు అమిస్తాపూర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొంటారు. అలాగే అక్కడ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన పార్కును కూడా ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. 10:30 గంటలకు భూత్పూర్ పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొంటారు. అలాగే భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో చలివేంద్రాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

## నేడు అవార్డు అందుకోనున్న విద్యార్థిని వడ్లనిత్య



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర పట్టణానికి చెందిన జర్నలిస్టుల సంఘం దేవరకద్ర మండల గౌరవ అధ్యక్షుడు వడ్ల రమేష్ చారి, మాధురి దంపతుల కూతురు విద్యార్థిని వడ్ల నిత్య మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి అవార్డు అందుకోనుంది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సంస్కార విద్యాలయంలో విద్యార్థిని నిత్య 8వ తరగతి చదువుతోంది. అయితే ఇటీవల హైదరాబాద్ లో అభ్యాస అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో విద్యార్థిని వడ్ల నిత్య రాష్ట్రస్థాయి పోటీలో రాష్ట్రస్థాయి రెండో ర్యాంక్ సాధించింది. దీంతో హైదరాబాద్ లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో మంగళవారం ఉదయం 11 గంటలకు టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు అవార్డు అందజేయనున్నట్లు ఆ పాఠశాల సిబ్బంది, విద్యార్థిని కుటుంబ సభ్యులు తెలిపారు.

## వివాహ వేడుకల్లో సరోజ్ రెడ్డి

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ యాదవ్ సోదరుడి వివాహ వేడుకల్లో సోమవారం హైకోర్టు న్యాయవాది, నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను సరోజ్ రెడ్డి ఆశీర్వదించారు.



## రోడ్డుప్రమాధాలను అరికట్టేందుకు గ్రామసభ

**జయభేరి, దేవరకొండ :**

మైనంపల్లి గ్రామంలో దేవరకొండ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ అధ్యక్షతన రోడ్డు ప్రమాధాలను అరికట్టేందుకు గ్రామసభను ఏర్పాటుచేసారు. ఈసమావేశానికి దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు,సిఐ వెంకట్ రెడ్డి హాజరై ప్రజలకురోడ్డుప్రమాదలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా అందరూ హెల్మెంట్ వాడాలని చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని అన్నారు. వాహనాలకు రిజిస్ట్రేషన్ పేపర్స్. ఇన్సూరెన్స్. లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు అనంతరం రోడ్డు సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు.పాల్గొన్న ఉప సర్పంచ్ లాలూ నాయక్ పాలకవర్గ సభ్యులు లక్ష్మీ ప్రశాంత్ పులిజాల సంతోష వెంకట్ కొర్ర కిషన్ నాయక్ పులిజాల నాగరాజు మూడవత్ Sold నాయక్ అధికారులు భాగ్యలక్ష్మి కమలమ్మ బుజ్జి లచ్చి కలమ్మ ధనమ్మ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగొల్ల కొండయ్య మృతి బాధాకరం



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన కొత్తగొల్ల కొండయ్య మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,తీదేడు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు సోనగంటి గొవర్ధనాచారి అన్నారు సోమవారం కొండయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సోనగంటి గొవర్ధనాచారి,వార్డు సభ్యులు మాధగోని కృష్ణ, దాసరి కళమ్మ ముత్తయ్య,శివర్ల పర్వతాలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్ ,వీరమల్ల వెంకటయ్య,సందె శ్రీశైలం ,వలమోని వెంకటయ్య,శివర్ల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

■ **మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**జయభేరి, పి ఏ పల్లి :**

పీఏ పల్లి మాజీ జడ్పీటీసీ తేరా గోవర్ధన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం అని మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం పిఏపల్లి మండల మాజీ జడ్పీటీసీ తేరా గోవర్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోవర్ధన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు. గోవర్ధన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పెన్షనర్ సంఘం తరపున హార్దిక సన్మానం



**జయభేరి, దేవరకొండ :**

ఉప కోశాగారము సహాయ కోశాధికారిగా దేవరకొండ వాసి సుపరిసితులు ఐ డి ప్రసన్న కుమార్ ప్రమోషనుపై వచ్చిన సందర్భంగా వారిని దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు, సభ్యులు శాలువ కప్పి, పుష్ప గుచ్చం అందజేసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ నేను దేవరకొండకు రావడం మీ పెద్దలందరు కలువడం నాకు ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. మీ సమస్యలు నా దృష్టికి తీసుకరండి వెంటనే పరిస్కారం చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాదికారి పంగనూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్, పడమటి శాంతకుమారి,సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం రైతులు 2468 కింటాళ్ళ ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకువచ్చారు వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ. 2150 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1916 ధర పలికింది. 146 క్వింటాళ్ల హంస ధాన్యాన్ని రైతుల విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ. 17 99 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ. 1736 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# పీర్జాదిగూడ శంకర్ నగర్ లో జెప్టో హంగామా

## కాలనీవాసులపై దాడులు - వెంటనే తొలగించాలంటూ ఆగ్రహం!

- అక్రమ భవనంలో కార్యకలాపాలు... అధికారులకు ఫిర్యాదు - చర్యలు తీసుకోవాలంటూ మాజీ ప్రజాప్రతినిధుల డిమాండ్

జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ పరిధిలోని శంకర్ నగర్ ప్రధాన రహదారిలో జెప్టో సిబ్బంది తీరుపై స్థానిక కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో చుట్టూ అపార్ట్మెంట్లు, కుటుంబాలు నివసిస్తున్న నేపథ్యంలో జెప్టో కార్యకలాపాలు ప్రజలకు ఇబ్బందులను కలిగిస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకంగా, జెప్టో సిబ్బంది కాలనీ వాసులతో అనుచితంగా ప్రవర్తించడం మాత్రమే కాకుండా, రౌడీల్లా ప్రవర్తిస్తూ దాడులకు పాల్పడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఈ ఘటనలతో కాలనీలో భయాందోళన వాతావరణం నెలకొంది.ఇదిలా ఉండగా, జెప్టో సంస్థ అక్రమంగా నిర్మించిన భవనంలో, సరైన అనుమతులు లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై స్పందించిన స్థానిక ప్రజలు వెంటనే ఆ సంస్థను




అక్కడి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, అధికార పార్టీకి చెందిన మాజీ మేయర్, మాజీ కార్పొరేటర్లు కూడా ఈ అంశాన్ని సీరియస్గా తీసుకుని ఉప్పల్ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణం, అనుమతుల లేమి, ప్రజలపై దాడులు వంటి అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు స్పష్టం చేశారు.స్థానికులు కూడా ఒకే స్వరంతో మాకు శాంతి భద్రతలు కావాలి, ఇలాంటి సంస్థలు నివాస ప్రాంతాల్లో ఉండకూడదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా? లేక మరింత ఉద్రిక్తతకు దారితీస్తుందా? అన్నది చూడాలి.



## ఆడబిడ్డ వివాహానికి కౌన్సిలర్ శాంతి రాజు రూ.10 వేల సహాయం

జయభేరి, మేడ్చల్ :

ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధి తో పాటు సామాజిక సేవ చేయడం అందరికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మలోత్ ఆకాష్ అన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాజాబొల్లారం తండా కౌన్సిలర్ శాంతి రాజు తండాలో ప్రతి అమ్మాయి పెళ్లికి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకోడం అభినందనీయమన్నారు. ప్రజాప్రతినిధులు కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా ప్రజల కష్టసుఖల్లో పలుపంచుకోవడంలో వల్ల ప్రజల్లో నాయకుడి పై నమ్మకం మరింత పెరుగుతుందన్నారు. కౌన్సిలర్ శాంతి రాజు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేస్తూ రాజాబొల్లారం తండా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని మలోత్ ఆకాష్ కోరారు.

## ఉపాధి హామీ కూలీలకు వాటర్ క్యాన్లు పంపిణీ

- సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్



జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 13 :

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల దాహం తీర్చడానికి రెండు పెద్ద వాటర్ క్యాన్లను గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో ఉపాధి హామీ కూలీలకు దాహార్తిని తీర్చడానికి వాటర్ క్యాన్లు, జెగ్గులను పంపిణీ చేసినట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్టా కిషన్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వాతి, గ్రామ ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



## మంగ్లీ పై ఆరోపణలు సరికాదు

- గిరిజన నాయకుడు జైసింగ్ నాయక్

జయభేరి, తొర్రూరు, ఏప్రిల్13 :

ప్రముఖ గాయని మంగ్లీ పై జరుగుతున్న అసత్య ఆరోపణలు సరికాదని తొర్రూరు మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షుడు ధారావత్ జై సింగ్ నాయక్ అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య గిరిజన కుటుంబం నుండి వచ్చి తన అద్భుతమైన ప్రతిభతో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్న మంగ్లీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు కావాలనే విషప్రచారం చేస్తున్నారని, తప్పుడు నిందలతో ఆమెను అణిచివేయాలని చూస్తే యావత్ గిరిజన సమాజం చూస్తూ ఊరుకోదన్నారు.తక్షణమే ఆమెపై చేస్తున్న కుట్రపూరితమైన విమర్శలను మానుకోవాలని ,గిరిజన బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

## సాంకేతిక సాయంతో పెరుగుతున్న ఆదాయం

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



జయభేరి, దేవరకద్ర :

సాంకేతిక సాయంతో ఆదాయం పెరుగుతుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. ఏఐ టెక్నాలజీతో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. మైనింగ్ రవాణా శాఖలో అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోబో తున్నామని ఎమ్మెల్యే అన్నారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్ ఆదాయాల్లో స్పష్టమైన వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ప్రతి వారం సమీక్షలతో ప్రభుత్వం ఆదాయం వనరుల మరింత బలోపేతం చేయబోతుందన్నారు. మంత్రివర్గ ఉప సంఘం సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ విషయాన్ని వెల్లడించడం జరిగిందని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు.

## అంతరాలు లేని విద్యకై అలుపెరగని పోరాటం చేయడంలో యుటిఎఫ్ పాత్ర అమోఘం

- టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకుడు ఆర్.రాంరెడ్డి

జయభేరి, దేవరకద్ర :



అంతరాలు లేని విద్య కై అలుపెరుగని పోరాటం చేయడంలో యుటిఎఫ్ పాత్ర అమోఘమైనదని యుటిఎఫ్ సీనియర్ నాయకుడు ఆర్ రాం రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో యుటిఎఫ్ వ్యవస్థాపక నాయకుల్లో ఒకరైన ఆర్ రాంరెడ్డి ఈ జెండా విష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్.రాం రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అంతరాలు విద్య కోసం,సమసమాజ స్థాపన కోసం ఉపాధ్యాయులు పని చేయాలన్నారు.పేద విద్యార్థులకు విద్యనదించడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైన దన్నారు.ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్.సీనియర్ నాయకులు ఎన్. కిష్టయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో యుటిఎఫ్ లక్ష్యాలను కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్రంలో అవే లక్ష్యాలతో పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె. రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటేష్, నాయకులు వి.భాస్కర్, మన్యం,శ్రీను,ఖాదరయ్య, జయంతి, సుదర్శన్,కనకమ్మ కె. శంకర్ వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన రోడ్లను వెంటనే నిర్మాణం చేపట్టాలని సిపిఎం డిమాండ్

జయభేరి, పరవాడ:




లంకెలపాలెం నుండి పరవాడ ఎమ్మార్వో జంక్షన్, సబ్ స్టేషన్ జంక్షన్, సినిమా హాల్ జంక్షన్ లో ధ్వంసమైన రోడ్లను వెంటనే నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయం జంక్షన్ లో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ అధిక లోడ్లతో హిందూజా బొగ్గు లారీలు, ఎన్టిపిసి లారీలు వలన తీవ్రమైన కాలుష్యం తో పాటు రోడ్లు అధ్వానమైన పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. ఈ మార్గంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకుని ద్విచక్ర వాహనదారులు రోడ్లపై పడ్డ గుంతల్లో పడి ప్రమాదాలకు గురి అవుతున్నారని ఆర్ అండ్ బి అధికారులు ప్రభుత్వం వెంటనే రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కోటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గని శెట్టి సత్యనారాయణ, వెంకటి, కాంతం, చంద్రకళ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎస్ యుటిఎఫ్ జండా ఆవిష్కరణ

- 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా
- అధ్యక్ష ప్రధాన కార్యదర్శులువెంకన్న వంశీకృష్ణ

జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్13 :

తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్య



క్షులు కొమ్మనబోయిన వెంకన్న యూనియన్ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ నిరంతరం పోరాటాలు సాగిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బి పార్వతీ రాథోడ్, ఎ. చిరంజీవి, కార్యదర్శులు యం రజిత, బి. సోమయ్య, పి. అనిల్, ఎ. రమేష్, సభ్యులు సఫియా బేగం, రజనీకాంత్, రాంమూర్తి, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ అభివృద్ధి దిశగా మరిన్ని కార్యక్రమాలు

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు శాశ్వత కార్యాలయ భవనం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 98 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేయడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ భాగ్యత్ లేఅవుట్ ఫేజ్IIIలో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ కార్యాలయ భవనం, ప్రాంతీయ ప్రజలకు మరింత మెరుగైన పౌరసేవలు అందించేందుకు దోహదపడుతుందని త్వరలోనే శంకుస్థాపన చేయడం జరిగింది ఆయన తెలిపారు.

ఈ నిర్ణయం ద్వారా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మొదట స్థలాన్ని పరిశీలన చేశాం అని ఉప్పల్ అభివృద్ధి దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.



## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 13 :

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన వాగు అశోక్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొరెడ్డి మహిపాల్ రెడ్డి 50 కిలోలు, అరిగే మైపాల్ 50 కిలోల బియ్యాన్ని గ్రామ సర్పంచ్ సోముల వెంకటేశం ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకుల బాలరాజు, వార్డు సభ్యుడు జాన్సన్, బండారి యాదగిరి, వడపర్తి సత్యనారాయణ, కోట జహంగీర్, ఆకుల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

- మద్యం సేవించి వాహనాలు నడపకూడదు




జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 13 :

రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సర్పంచులు భూక్య రాజారాంనాయక్, బులి వీరన్నలు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం చోక్లా తండా, ములకలపల్లి గ్రామాల్లోని గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన రోడ్డు భద్రత గ్రామసభలో పాల్గొని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ను ధరించకపోవడం వల్ల ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహనాలను నడపకూడదని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయానికి వాటర్ ఫిల్టర్ అందజేసిన గోపాల్

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయానికి దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన మండల ఓ బి సి అధ్యక్షుడు గోపాల్ వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. చిన్నరాజమూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు వన్నాడ అరుణ్ కుమార్ జ్ఞాపకార్థం ఈ వాటర్ ఫిల్టర్ ను గోపాల్ తహశీల్దార్ కార్యాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దీపిక, సర్పంచ్ హనుమంతు, నాయకులు భరత్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ప్రేమ్ కుమార్ యాదవ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గోవర్ధన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం

- అయ్యమ్మ చెరువు పరిస్థితిపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం
- పిసిబి, నీటి పారుదల శాఖల అధికారులపై ఫైర్

జయభేరి, పటాన్ చెరు :

ప్రజలకు ఉపాధి లభిస్తుందని పరిశ్రమల స్థాపనకు స్వాగతం పలికితే.. నేడు అవే పరిశ్రమలు ప్రజల ప్రాణాలు తీస్తూ.. ప్రతి రోజు కాలపూట విషాన్ని వెదజల్లుతున్నాయని, తీరు మార్చుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని చెట్ల పోతారం పరిధిలో గల అయ్యమ్మ చెరువు పరిస్థితిపై సోమవారం ఉదయం మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, వివిధ శాఖల అధికారులతో కలిసి చెరువు కట్ట పైనే ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులో కాలుష్య జలాలు కలవడం మూలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు. ప్రతి రోజు ప్రత్యక్ష నరకం అనుభవించడంతోపాటు.. క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకి ఆర్థికంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా తమ బతుకులు చిద్రమవుతున్నాయని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గడ్డపోతారం పరిధిలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానికులకు ఉపాధి లభించడంతోపాటు ప్రజలు ఆర్థిక అభ్యున్నతి సాధిస్తారని పరిశ్రమల ఏర్పాటుకు అంగీకారం తెలిపితే.. నేడు అవే పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తూ స్థానిక చెరువులను తమ రసాయన జలాలతో కాలుష్యం చేస్తూ ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై వివిధ సందర్భాల్లో



తీరు మార్చుకోవాలని పరిశ్రమల యాజమాన్యాలకు సైతం సూచించినప్పటికిని.. ఎలాంటి మార్పు కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. చెరువుల్లోకి కాలుష్య జలాలు వదలడం మూలంగా స్థానికంగా వ్యవసాయ రంగం పూర్తిగా విధ్వంసం కావడంతో పాటు పశుపక్షాదులు సైతం ప్రాణాలు కోల్పోతున్నాయని తెలిపారు. మహిళలకు వివిధ రకాల క్యాన్సర్లు సోకి నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలను వదిలివేసి వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. ప్రజల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని.. అవసరమైతే కాలుష్య పరిశ్రమలను తరిమి కొడతామని హెచ్చరించారు. కాలుష్యాన్ని అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమల పై ప్రజలు నేరుగా ఫిర్యాదులు ఇస్తున్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మీ నిర్లక్ష్యం.. చేతగానితనం మూలంగానే పరిశ్రమలు విచ్చలవిడిగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని అన్నారు. అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. చెట్ల పోతారం నుండి కిష్టాయపల్లి, గండి చెరువు, కృష్ణారెడ్డిపేట చెరువు మీదుగా నక్క వాగు వరకు 6 ఫీట్ డయా పైపు లైన్ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. చెరువు పరిధిలో కట్టుదిట్టమైన ఫెన్సింగ్ నిర్మాణం చేసి పశువులు వెళ్లకుండా చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. స్థానికంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న 14 పరిశ్రమలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి అయ్యమ్మ చెరువులోని కాలుష్య జలాలను పూర్తిగా తొలగించనున్నట్లు తెలిపారు. ప్రజల ప్రాణాల కంటే విలువైనది ఏమీ లేదని.. ఇక నుండి పరిశ్రమలు అప్రమత్తంగా ఉండాలని.. కాలుష్య జలాలను వదిలితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కాలుష్య జలాలను వదులుతున్న పరిశ్రమలు సీజ్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పిసిబి ఈఈ కుమార్ పాఠక్, నీటిపారుదల శాఖ ఈఈ భీమ్,గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, సీఐ రవీందర్ రెడ్డి, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నరసింహ, ప్రకాష్ చారి, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎంపి ఈటల

జయభేరి, మేడ్చల్ :

జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్ను కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి. వివేకానంద్ తో కలిసి ఎంపి ఈటల రాజేందర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిమాట్లాడుతూ పార్టీలు ఏవైనా కావచ్చు కానీ. ఎమ్మెల్యే, ఎంపీ, కార్పొరేటర్లుగా గెలిచిన తర్వాత ప్రజలకు సేవ చేసే కర్తవ్యమే ఉంటుంది తప్ప, వేరే పని చేసే ఆస్కారం ఉండదు. అంతిమ తీర్పరులు ప్రజలే కాబట్టి.. ఇవాళ రాఘవేంద్ర కాలనీలో ఎమ్మెల్యే గారు ఎమ్మెల్యే నిధులు తెచ్చి ఇచ్చిన, ఎంపీ గా నేను నిధులు తెచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా, కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా, మున్సిపాలిటీ ఇచ్చినా. మీరు (ప్రజలు) కట్టిన పన్నులకు మేము కాపలాదారులము మాత్రమే. "మేమే ఇస్తున్నాం, మేమే ఇస్తున్నాం" అని అనుకోవడానికి లేదని అన్నారు. మీ డబ్బులకు మేము కాపలాగా ఉంటూ ఇంత పని చేయిస్తాము తప్ప అంతకన్నా ఏమీ లేదు. ఎవరికి అవకాశం ఉంటే వారు చేస్తారు. ఈ కమ్యూనిటీ హాల్ కోసం మేము ఇచ్చిన నిధులకు, మీరు మరిన్ని పైసలు తోడు వేసి కట్టారు. ప్రభుత్వం చేసే పనికి తోడుగా మీ కాలనీ పెద్దలు అనేక రకాలుగా సపోర్ట్ చేసి, ఇంత గొప్పగా నిర్మాణం చేసుకున్నారు. అన్ని పనులు ప్రభుత్వమే చేసేటటువంటి కెపాసిటీ ఉండదు, చేయలేవు కూడా. కాలనీ అసోసియేషన్లు గాని, గేటెడ్ కమ్యూనిటీలు గాని, మిగతా సంఘాలు గాని, ఇట్లాంటి పెద్దలు వాటికి తోడ్పాటు అందిస్తుంటారు, వారికి ధన్యవాదాలు. లోకల్ సమస్యల గురించి చెప్పారు.. అభివృద్ధి.. ఇది ఒక నిరంతర ప్రక్రియ (Continuous process). ఉన్నంతలో వాటిని కూడా త్వరగానే పరిష్కారం చేసుకుందామని అన్నారు.

## సీతక్క నూ మాజీ ఎమ్మెల్యే గండ్ర మండిపాటు



జయభేరి, వరంగల్:

అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లలో అవినీతి జరిగిందని సోషల్ మీడియా మరియు ప్రతిపక్షంగా అడిగితే "చెప్పులు తెగుతాయి" వంటి వ్యాఖ్యలు చేయడం ఇదేం సాంప్రదాయమని మంత్రి సీతక్క వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. మంత్రి సీతక్క బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి డిమాండ్ చేసారు. రాజకీయాల్లో ఆరోపణలు వస్తే వాటిని ఆధారాలతో సహా నిరూపించాలి గానీ. "చెప్పు తెగుతుంది" వంటి పరుష వ్యాఖ్యలు చేయడం తగదు. తమపై అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ.. వాటికి ఎప్పుడూ సముచితంగా సమాధానం ఇచ్చామే తప్ప ఈ విధంగా దూషణలకు దిగలేదు. అధికారంలో ఉండి కేవలం ఆరోపణలు చేయడం సరైంది కాదు. భూపాలపల్లి గడ్డమీద నేటి ముఖ్యమంత్రి, అప్పట్లో టిపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, నాపై 1400 ఎకరాల భూమి కబ్జా చేశాడని ఆరోపణలు చేశారు.. రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ ఆరోపణలు నిరూపించలేకపోయారు .. ఇప్పటికే నేను దానిపై కోర్టులో పరువు నష్టం కేసులు, క్రిమినల్ కేసులు దాఖలు చేశాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు.., కానీ ప్రభుత్వం నుంచి ఇలాంటి భాషలో స్పందించడం అనుచితమని అన్నారు.

## హుస్నాబాద్ చెరువులను పరిశీలించిన మంత్రి పొన్నం



జయభేరి, హుస్నాబాద్ :

హుస్నాబాద్ పట్టణంలో కొత్త చెరువు , ఎల్లమ్మ చెరువు,పల్లె చెరువు అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం నాడు పరిశీలించారు. పల్లె చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. హుస్నాబాద్ పట్టణ డ్రైన్ వాటర్ కొత్త చెరువు లో కలవకుండా నేరుగా ప్రత్యేక ఫీడర్ కి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

మంత్రి మాట్లాడుతూ కొత్త చెరువు అభివృద్ధి పై పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు పరిశీలించాను. కట్ట సుందరీకరణ డెవలప్మెంట్ జరుగుతున్న పనులపై ఆరా తీసి పనుల్లో నాణ్యత ఉండాలని ఆదేశించానునని అన్నారు. చెరువులో నిర్మితమవుతున్న గ్లాస్ బ్రిడ్జి పనులు పరిశీలించి కట్టపై గ్రీనరీ లాన్, కట్టపైన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.గుట్టపైన ఉన్న గుట్టపై వ్యూ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయ పరిసరాల్లో భక్తుల సదుపాయాల కోసం నిర్మిస్తున్న నూతన షెడ్డులను పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో నూతనంగా నిర్మితమవుతున్న పోచమ్మ ఆలయాన్ని పరిశీలించారు. హుస్నాబాద్ 8,9 వ వార్డు కి సంబంధించి శ్మశాన వాటిక కు స్థల పరిశీలన చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారుజ మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ,మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ ,ఇతర ముఖ్య నేతలు, అధికారులున్నారు.

## విజయశాంతి రెడ్డి ఆత్మహత్య కేసులో కొత్త ట్విస్ట్

జయభేరి, హైదరాబాద్ :

హైదరాబాద్ శివారు చర్లపల్లిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ విజయశాంతి రెడ్డి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆస్తి కోసం తన అత్తమామలు, బామ్మర్ది పెట్టిన మానసిక క్షోభ తట్టుకోలేకే తన భార్య ఈ దారుణ నిర్ణయం తీసుకుందని భర్త సురేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ ఏడాది జనవరి 31న విజయశాంతి రెడ్డి (38), ఆమె కుమార్తె చైతన్య రెడ్డి (18), కుమారుడు విశాల్ రెడ్డి (17) చర్లపల్లిఘట్‌కేసర్ మధ్య గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.ఈ ఘటనపై తాజాగా మేడిపల్లి పోలీసులను ఆశ్రయించిన సురేందర్ రెడ్డి.. తన అత్త పుష్పలత, బామ్మర్ది చిరంజీవి, అతని భార్యపై తీవ్ర ఆరోపణలు చేశారు. "నా భార్య, పిల్లలు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాళ్లు కాదు. సొంతవాళ్లే నమ్మించి మోసం చేశారు. ఆస్తి కోసం తీవ్రంగా వేధించి, మానసికంగా కుంగదీసి వారి చావుకు కారణమయ్యారు" అని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారు చనిపోయిన 25 రోజులకే అత్త, బామ్మర్ది కలిసి తనను ఆస్తి కోసం బెదిరించడం



మొదలుపెట్టారని సురేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.భార్యాపిల్లలు చనిపోయిన వెంటనే ఇంట్లో ఉన్న కేజీన్నర బంగారం, రూ.1.40 కోట్ల నగదును తన అత్త పుష్పలత గుట్టుచప్పుడు కాకుండా తీసుకెళ్లిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు తనను కూడా టార్గెట్ చేశారని, తనకు ప్రాణహాని ఉందని ఆయన వాపోయారు. తాను కూడా చనిపోతే ఆస్తి మొత్తం వారికే దక్కుతుందనే దురుద్దేశంతో తనను అంతం చేయాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ తనకు ఏమైనా జరిగితే ఆస్తి మొత్తం తన తల్లిదండ్రులకు లేదా ఏదైనా ట్రస్టుకు చెందేలా వీలునామా రాస్తానని, తన కుటుంబాన్ని నాశనం చేసిన వారికి ఒక్క పైసా కూడా దక్కనివ్వనని సురేందర్ రెడ్డి స్పష్టం చేశారు.హైటెక్ సిటీలో టీమ్ లీడర్‌గా పనిచేస్తున్న విజయశాంతి, దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్న సురేందర్ రెడ్డి దంపతులు బోడుప్పల్‌లో నివసించేవారు. జనవరి 30న హాస్టల్‌లో ఉన్న పిల్లలను ఇంటికి తీసుకొచ్చిన విజయశాంతి, అర్ధరాత్రి కారులో చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డయింది. సురేందర్ రెడ్డి తాజా ఫిర్యాదుతో పోలీసులు ఆస్తి వివాదం కోణంలో ఈ కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు.

## ఎయిర్ ఇండియా బంపర్ ఆఫర్




జయభేరి, ముంబై, ఏప్రిల్ 13 :

నష్టాల్లో ఉన్న విమానయాన సంస్థ ఎయిరిండియాను లాభాల బాట పట్టించేందుకు టాటా గ్రూప్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ పురోభివృద్ధిలో ఉద్యోగులను భాగస్వాములను చేస్తూ, వారిలో ఉత్సాహం నింపేందుకు 'పెర్ఫార్మెన్స్‌లింక్డ్ స్టాక్ ఆప్షన్స్ (పీఎస్ఓపీ) పథకాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. దీని ద్వారా ఉద్యోగుల ఉత్పాదకతను పెంచి, సంస్థ వృద్ధికి బాటలు వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సోమవారం లైవ్‌మింట్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం ఈ కొత్త పథకానికి 'పీఎస్ఓపీ 2026' అని పేరు పెట్టారు. ఫిబ్రవరి 13న జరిగిన సర్వసభ్య సమావేశంలో దీనికి ఆమోదం లభించింది.

ఈ ప్లాన్ కింద పైలట్లు, ఇంజనీర్లు, సీనియర్ మేనేజ్‌మెంట్ సహా అర్హులైన ఉద్యోగులకు కంపెనీ స్టాక్ ఆప్షన్లు కేటాయిస్తారు. ఉద్యోగులు ఈ షేర్లను రూ.4 ముఖ విలువ నుంచి, కేటాయింపు సమయంలోని మార్కెట్ విలువ మధ్యలో కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది."ఎయిరిండియా, దాని అనుబంధ సంస్థల్లో ప్రస్తుతం, భవిష్యత్తులో పనిచేసే అర్హులైన ఉద్యోగుల పనితీరుకు ప్రతిఫలం ఇవ్వడం, సంస్థ వృద్ధికి, లాభదాయకతకు దోహదపడేలా వారిని ప్రేరేపించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

ప్రతిభావంతులను ఆకర్షించడం, నిలుపుకోవడం కూడా దీని లక్ష్యం" అని సమావేశ తీర్మానంలో పేర్కొన్నారు. ఏప్రిల్ 6న కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సమర్పించిన వివరాల ప్రకారం ఈ పథకం కింద కంపెనీ మొత్తం షేర్ క్యాపిటల్‌లో 0.25 శాతానికి సమానమైన సుమారు 22.71 కోట్ల స్టాక్ ఆప్షన్లను కొత్త షేర్లుగా జారీ చేయనున్నారు.ఈ పథకంలో షేర్ల కేటాయింపునకు 1 నుంచి 5 సంవత్సరాల వెస్టింగ్ పీరియడ్ ఉంటుంది. అంటే ఉద్యోగులు దీర్ఘకాలం సంస్థతో కొనసాగేలా టాటా ప్రోత్సహిస్తోంది. అయితే, పనితీరు ఆధారంగానే షేర్ల కేటాయింపు ఉంటుంది. సంస్థ నిర్దేశించుకున్న అంతర్గత లక్ష్యాలలో 85 శాతం కంటే తక్కువ సాధిస్తే, ఉద్యోగులు కేవలం సగం షేర్లను మాత్రమే పొందే అవకాశం ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది. ఎవరికి, ఎన్ని షేర్లు, ఏ ధరకు కేటాయించాలనేది నామినేషన్, రెమ్యూనరేషన్ కమిటీ నిర్ణయిస్తుంది.

ఇప్పటికే దేశంలోని లిస్టెడ్ ఎయిర్‌లైన్స్ అయిన ఇండిగో, స్పైస్‌జెట్, అలాగే ప్రైవేటు సంస్థ ఆకాశ ఎయిర్‌లలో ఇలాంటి ఉద్యోగుల స్టాక్ ఆప్షన్ పథకాలు అమల్లో ఉన్నాయి. 2022 జనవరిలో ప్రభుత్వం నుంచి ఎయిరిండియాను టాటా గ్రూప్ కొనుగోలు చేసినప్పుడు కూడా దాదాపు 8,000 మంది ఉద్యోగులకు షేర్లను కేటాయించారు. ఇదిలా ఉంటే... ఎయిరిండియా సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ మార్చి 30న తన పదవికి రాజీనామా చేసినా, కొత్త వ్యక్తి బాధ్యతలు చేపట్టే వరకు కొనసాగనున్నారు. ఈ నాయకత్వ మార్పు సమయంలోనే కంపెనీ ఈ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం.



## పాఠశాల విద్యార్థులకు వడదెబ్బ జాగ్రత్తలపై అవగాహన

- వైద్యాధికారి డాక్టర్ కవిత!

జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్13:

మండలంలో గల ఎం జె పి పాఠశా లను సందర్శించి వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు వడదెబ్బ జాగ్రత్తలు తెలియజేసి పాఠశాలలో 57 విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది, పాఠశాలలో త్రాగునీరు, శానిటేషన్, వసతి గదులను, వంటగది, విద్యార్థులకు పెట్టే మెనూ పరిశీలించి వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సలహాలు పాఠశాల ప్రిన్సిపాల్ గారికి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ సుజాత, శ్రీనివాసులు,భరత్ సిస్టర్ కళావతి ఆశలు సైదమ్మ పుష్పనీల పాల్గొన్నారు.

## దేవరకద్రలో వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలు ప్రారంభం



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో భాగంగా సోమవారం వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్ ఎగరేసి పోటీలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి కొండ అనిల్ కుమార్, జీన్గరాల వెంకటేష్, సమీర్, వ్యాయామ ఉపాధ్యాయులు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత వస్తువుల దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

జయభేరి, హన్మకొండ :

హన్మకొండలోని చైతన్య డిగ్రీ కళాశాల సమీపంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పాత ఇనుప సామాన్ ప్లాస్టిక్ స్టోరేజ్ భద్రపరిచే రూమ్ లో అగ్ని ప్రమాదం జరిగింది. భారీ ఎత్తున ఎగసిపడుతున్న మంటలను ఫైర్ సిబ్బంది అదుపులోకి తెచ్చారు. అప్పటికే షాపు, చుట్టుపక్కల ప్రాంతాలు కాలి బూడిద అయ్యాయి.



# అరంగేట్రంలోనే సంచలన బౌలింగ్

ఆహా ఏం మ్యాచ్! స్టేడియంలో ప్రేక్షకులకు తోడు లక్షలాది మంది ఫ్యాన్స్‌ను ఓ ఊపు ఊపింది. సోమవారం ఉప్పల్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్), రాజస్థాన్ రాయల్స్ పోరు అభిమానులను కట్టిపడేసింది. ఎస్ఆర్‌హెచ్ నిర్దేశించిన 217 పరుగుల లక్ష్యఛేదనలో అరంగేట్రం యంగ్ గన్స్ ప్రఫుల్ హింగే (4/34), సకీబ్ హుస్సేన్ (4/24) ధాటికి రాయల్స్ 9 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ(0) తో మొదలైన హింగే వికెట్ల వేట ధృవ్ జురెల్ (0), డీ ప్రిటోరియస్ (0) వరకు ఘనంగా సాగింది.

ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా హింగే రికార్డు సృష్టిస్తే..తనదైన పేస్‌తో సకీబ్.. రాయల్స్ నడ్డివిరిచాడు. బుల్లెట్‌లా దూసుకొచ్చిన బంతులను ఆడటంలో రాయల్స్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. వీరి ధాటికి కనీసం 50 పరుగులైనా చేరుకుంటుందా అన్న దశలో ఫెరీరా(44 బంతుల్లో 69, 7ఫోర్లు, 3సిక్స్‌లు), జడేజా(32 బంతుల్లో 45, 5ఫోర్లు) రాయల్స్ పరువు నిలబెట్టారు. దీంతో రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు చాపచుట్టేసింది. అంతకుముందు ఇషాన్ కిషన్(44 బంతుల్లో 91, 8 ఫోర్లు, 6సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీ ధాటికి హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 216/6 స్కోరు చేసింది.

అభిషేక్‌శర్మ(0) గోల్డెన్ డక్‌గా వెనుదిరిగినా.. బ్యాటింగ్ భారాన్ని తనపై వేసుకుంటూ కిషన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. మిడిల్‌లో క్లాసెన్(40)తో కలిసి కిషన్ కీలక భాగస్వామ్యంతో జట్టు భారీ స్కోరుకు కారణమయ్యాడు. ఆర్చర్(2/37) రెండు వికెట్లు తీశాడు. నాలుగు వికెట్లతో రాయల్స్ నడ్డివిరిచిన హింగేకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

2.6 ఓవర్లకు రాజస్థాన్ రాయల్స్ స్కోరు 5/9. హింగే, సకీబ్ పేస్ ధాటికి రాయల్స్ ఇన్నింగ్స్ కకావికలమైంది. గత మ్యాచ్‌ల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కుర్రాళ్లకు అవకాశమిచ్చిన ఎస్ఆర్‌హెచ్ ఊహించని ఫలితాన్ని అందుకుంది.

అసలు ఎలాంటి అంచనాలు లేకుండా పోటీకి దిగిన హింగే..తొలి ఓవర్‌లో రాయల్స్ పతనానికి నాంది పలికితే..సకీబ్ దాన్ని తారాస్థాయికి తీసుకెళ్లాడు. మొత్తంగా ఇద్దరు అరంగేట్రం యువ పేసర్లు తమ స్వింగ్ బౌలింగ్‌తో రాయల్స్ బ్యాటర్ల వెన్నులో వణుకు పుట్టించారు.

లీగ్‌లో మేటి బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న సూర్యవంశీని హింగే గోల్డెన్ డక్‌గా పంపించగా, మంచి ఫామ్‌మీదున్న జురెల్ బంతిని వికెట్ల మీదికి ఆడుకుని మూల్యం చెల్లించుకున్నాడు. హెట్‌మైర్ బదులు జట్టులోకి వచ్చిన ప్రిటోరియస్ భారీ షాట్ ఆడబోయి నితీశ్ చేతికి చిక్కాడు. హింగేతో పోటీపడుతూ సకీబ్..జైస్వాల్(1), పరాగ్(4), ఫెరీరా, బిష్ణోయ్(0)ను పెవిలియన్ పంపి సత్తాచాటాడు. మిడిల్‌లో ఫెరీరా, జడేజా కలిసి ఆరో వికెట్‌కు 118 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. వీరిద్దరు నిలదొక్కుకోపోతే రాయల్స్ పరువు గంగలో కలిసేది. ఆఖర్లో దేశ్‌పాండే(25) బ్యాటు ఝులిపించినా లాభం లేకపోయింది.

ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసిన మొదటి బౌలర్‌గా ప్రఫుల్ హింగే కొత్త చరిత్ర లిఖించాడు.

**సంక్షిప్త స్కోర్లు**

హైదరాబాద్: 20 ఓవర్లలో 216/6(కిషన్ 91, క్లాసెన్ 40, ఆర్చర్ 2/37, పరాగ్ 1/5),

రాజస్థాన్: 19 ఓవర్లలో 159 ఆలౌట్ (ఫెరీరా 69, జడేజా 45, సకీబ్ 4/24, హింగే 4/34)



# మహిళల టీ20 వరల్డ్‌కప్.. 82 కోట్ల ప్రైజ్‌మనీ

జరగనున్నది. దీని కోసం ఇవాళ ఐసీసీ ప్రైజ్‌మనీ ప్రకటించింది. వరల్డ్‌కప్‌లో విజేతలకు అందజేసే ప్రైజ్‌మనీని రికార్డు స్థాయిలో పెంచేసింది. రెండు నెలల పాటు ఇంగ్లండ్, వేల్స్‌లో జరిగే వరల్డ్‌కప్ కోసం సుమారు 82 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించింది ఐసీసీ. గత ఎడిషన్‌తో పోలిస్తే సుమారు 10 శాతం ప్రైజ్‌మనీ పెంచారు. ఈసారి ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొననున్నాయి. 2024లో కేవలం 10 జట్లు మాత్రమే పాల్గొన్నాయి. జూన్ 12 నుంచి జూలై 5వ తేదీ వరకు ఏడు వేదికల్లో టోర్నీ జరగనున్నది. లార్డ్స్ మైదానంలో ఫైనల్ మ్యాచ్ ఆడుతారు.

గత వరల్డ్‌కప్‌లో ప్రైజ్‌మనీ 74 కోట్లు కాగా, ఈసారి 82 కోట్లు ఇవ్వనున్నారు. వరల్డ్‌కప్ విజేతలు ఈసారి 21.8 కోట్ల ప్రైజ్‌మనీ గెలుచుకుంటారు. ఇక రన్నరప్‌కు 10 కోట్లు ఇవ్వనున్నారు. సెమీఫైనల్లోకి ఎంటరైన జట్లకు 6.29 కోట్లు ఇవ్వనున్నారు. ఇక గ్రూపు మ్యాచ్ ఆడిన ప్రతి జట్టుకు 29 లక్షలు ఇవ్వనున్నారు. ప్రతి జట్టుకు కనీసం రెండు కోట్లు దక్కే అవకాశాలు ఉన్నట్లు ఐసీసీ తన ప్రకటనలో పేర్కొన్నది. జూన్ 12వ తేదీన బర్మింగ్‌హామ్‌లో శ్రీలంక, ఇంగ్లండ్ మధ్య ఫస్ట్ మ్యాచ్ జరుగుతుంది. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇండియా, ఐర్లాండ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్ , స్కాట్‌ల్యాండ్, దక్షిణాఫ్రికా, వెస్ట్ ఇండీస్ కూడా టోర్నీలో ఉన్నాయి.

# జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు సహస్ర ఎంపిక

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని బొల్లు సహస్ర ఎంపికైంది. దీనికి సంబంధించిన వివరాలను ఎంఈవో రూపారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇనుగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని సహస్ర ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో వరంగల్ తరపున ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.ఈనెల 16 నుంచి 22వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే జాతీయ సాఫ్ట్‌బాల్ టోర్నీలో రాష్ట్రం నుంచి సహస్ర పాల్గొంటున్నట్లు రూపారాణి తెలిపారు. సహస్రను పాఠశాల పీడీ తాళ్ల ప్రణయ్, ఉపాధ్యాయులు అభినందించారు.





# కట్టిపడేస్తున్న కుర్రభామ..

సినిమాలపై ఇంట్రెస్ట్ తో సాఫ్ట్ వేర్ జాబ్ మానేసింది అందాల భామ అనన్య నాగళ్ల. తన అందంతో కుర్రాళ్ల మతిపోగొడుతోంది. షార్ట్ ఫిల్మ్స్ తో మరో కొత్త జీవితం ప్రారంభించింది. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు. షాదీ అనే షార్ట్ ఫిల్మ్ లో నటించినందుకు ఆమెకు ఉత్తమ నటిగా సైమా అవార్డ్ అందుకుంది. ఆ తర్వాత ప్రియదర్శితో కలిసి మల్లేశం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. పవన్ కల్యాణ్ వకీల్ సాబ్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. వకీల్ సాబ్ తర్వాత మ్యాస్ట్రో, ఊర్వశివో రాక్షసివో, శాకుంతం, మళ్లీపెళ్లి, పొట్టేల్, తంత్ర తదితర సినిమాలతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. అనన్య నటించిన శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ సినిమా కూడా సూపర్ హిట్ గా నిలిచింది. ఇందులో ఆమె పోషించిన పాత్రకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం లెచింది మహిళా లోకం అనే సినిమాలో నటిస్తుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే అనన్య తాజాగా కొన్ని ఫోటోలను పంచుకుంది. ఈ ఫొటోల్లో తన వయ్యారాలతో అదరగొట్టింది అనన్య నాగళ్ళ. మతిపోగొట్టింది అనన్య నాగళ్ల. ఈ ఫోటోలకు కుర్రాళ్లు ఫిదా అవుతున్నారు.



# నేను రఫ్ డాడ్ ..

## పిల్లల పెంపకంపై రామ్ చరణ్ ఆసక్తికర వ్యాఖ్యలు


మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఆయన భార్య ఉపాసన కొణిదెల ప్రస్తుతం ముగ్గురు పిల్లలతో సంతోషకరమైన కుటుంబ జీవితం గడుపుతున్నారు. 2023లో జన్మించిన క్లింకాతో పాటు, 2026 జనవరిలో ఈ దంపతులకు కవలలు (ఒక బాబు, ఒక పాప) పుట్టిన సంగతి తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి స్వయంగా మనవడు, మనవరాలికి 'శివ రామ్ కొణిదెల', 'అన్వీర దేవి కొణిదెల' అని నామకరణం చేసిన విషయం అభిమానులకు తెలిసిందే. ఈ పేర్లలో కుటుంబ భావోద్వేగాలు, సంప్రదాయం ప్రతిబింబిస్తాయని ఆయన అప్పుడే వెల్లడించారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రామ్ చరణ్, పిల్లల పెంపకంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. "నేను కొంచెం రఫ్‌గా ఉండే తండ్రిని. పిల్లలు పడిపోతే, మట్టిలో ఆడితే, ఎత్తుపల్లాలు ఎక్కినా నేను భయపడను. వాళ్లు ధైర్యంగా, సాహసంగా పెరగాలని కోరుకుంటాను" అని తెలిపారు.
అదే సమయంలో, వారి తల్లి ఉపాసన చాలా సున్నితంగా, ప్రేమగా చూసుకుంటుంది. కానీ ఏదైనా రిస్క్ తీసుకోవాలంటే పిల్లలు నా దగ్గరికే వస్తారు అంటూ తన పెరెంటింగ్ స్టైల్‌ను వివరించారు. కుటుంబంతో గడిపే సమయానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానని రామ్ చరణ్ స్పష్టం చేశారు. స్టార్‌డమ్ ఎంత ఉన్నా, పిల్లలు పెరుగుతున్న సమయంలో వాళ్లతో ఉండటం చాలా ముఖ్యం. నా ప్రపంచం చాలా చిన్నది.. అది నా కుటుంబం, నా పెంపుడు జంతువుల చుట్టూనే తిరుగుతుంది అని చెప్పారు. తన తల్లిదండ్రుల నుంచి నేర్చుకున్న విలువలను పిల్లలకు కూడా అందించాలని కోరుకుంటున్నానని చరణ్ వెల్లడించారు. షూటింగ్‌ల మధ్యలో విరామం దొరికినప్పుడల్లా పిల్లలతో గడపడానికి సమయం కేటాయిస్తున్నానని తెలిపారు.
ఇక సినిమాల విషయానికి వస్తే, రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చరణ్ ఒక పెహిల్వాన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్‌లో ఈ మూవీ విడుదల కావలసి ఉండగా, ఇంకా ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు పెట్టలేదు. దీంతో చిత్ర రిలీజ్‌పై అనేక సందేహాలు ఉన్నాయి.

# భరతవర మరుగున పడ్డ యోధుడి కథ



అగ్ర హీరో గోపీచంద్ కథానాయకుడిగా రూపొందుతున్న ప్రతిష్టాత్మక చారిత్రక యాక్షన్ డ్రామా 'భరతవర్ష'. రీతూవర్మ కథానాయిక. సంకల్ప్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి శ్రీనివాస చిట్టూరి నిర్మాత. గోపీచంద్ కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఓ పవర్‌ఫుల్ గ్లింప్స్ ద్వారా ఈ సినిమా టైటిల్‌ని నిర్మాతలు విడుదల చేశారు. క్రీ.శ 642 నేపథ్యంలో సాగే ఈ గ్లింప్స్ అద్భుతమైన యాక్షన్ సీన్స్‌తో కట్టిపడేసింది. భారీ యుద్ధ సన్నివేశాలు, ఆరితేరిన యోధుల క్లోజప్ షాట్స్. కత్తులు, గొడ్డళ్లు, అగ్నిజ్వాలల మధ్య జరిగే పోరాటాలు కనువిందు చేశాయి. భారతభూమికి ప్రతీకగా 'భరతవర్ష' అనే టైటిల్ రివీల్ కావడం కథపై ఆసక్తిని రేకెత్తించింది. దేశ చరిత్రలో మరుగున పడిన ఓ అధ్యాయాన్ని దర్శకుడు సంకల్పరెడ్డి గొప్పగా ఆవిష్కరిస్తున్నారని, భావోద్వేగపూరిత కథా, కథనాలు, యాక్షన్ సన్నివేశాలతో సినిమా రూపుదిద్దుకుంటున్నదని నిర్మాతలు తెలిపారు. హీరో గోపీచంద్ యోధుడి పాత్రకోసం తన శారీరకభాషను పూర్తిగా మార్చుకున్నారని, ఇందులో ఆయన ఫిజిక్, అభినయం, స్క్రీన్ ప్రజెన్స్ అద్భుతంగా ఉంటాయని, గత చిత్రాలకు భిన్నంగా గోపీచంద్ కనిపిస్తారని, చిత్రీకరణ చివరి దశకు చేరుకున్నదని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్, సంగీతం: అనుదీప్ దేవ్, సమర్పణ: పవన్‌కుమార్, నిర్మాణం: శ్రీనివాస సిల్వర్ స్క్రీన్.

# వాయిదా వార్తలకు చెక్ .. ఆ రోజుకే రానున్న టాక్సిక్, క్లారిటీ ఇచ్చిన మేకర్స్



కన్నడ స్టార్ హీరో యశ్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం టాక్సిక్ విడుదలపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈ వార్తలకు చెక్ పెడుతూ చిత్ర బృందం అధికారికంగా క్లారిటీ ఇచ్చింది. మొదట ఈ చిత్రాన్ని మార్చి 19న విడుదల చేయాలని ప్లాన్ చేసినప్పటికీ, మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా జూన్ 4కు వాయిదా వేశారు. అనంతరం మళ్లీ రిలీజ్ డేట్ మారే అవకాశముందన్న ప్రచారం జోరందుకుంది. కానీ ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ముందుగా ప్రకటించినట్టుగానే జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురాబోతున్నామని మేకర్స్ స్పష్టం చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేయడానికి చిత్ర యూనిట్ భారీ ప్రణాళికలు రూపొందించింది.
యశ్‌తో పాటు నిర్మాత నమిత్ మల్హోత్రా అమెరికాలోని లాస్ వెగాస్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అక్కడ యశ్ తన రాబోయే ప్రాజెక్ట్స్ అయిన 'రామాయణ'తో పాటు 'టాక్సిక్' గురించి గ్లోబల్ స్థాయిలో వివరించనున్నట్లు సమాచారం. 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందుతున్న ఈ చిత్రం టీజర్ ఇప్పటికే విడుదలై మంచి స్పందనను దక్కించుకుంది. గ్రాండియర్ విజువల్స్, స్టైలిష్ మేకింగ్‌తో ఈ సినిమా ఇంటర్నెట్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసింది.
ఈ చిత్రానికి గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సినిమాలో కియారా అద్వానీ, నయనతార, హ్యూమా ఖురేషి, రుక్మిణి వసంత్, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్న ఈ మూవీని తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషల్లో డబ్ చేయనున్నారు. కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ ప్రేక్షకులకు సరికొత్త థియేట్రికల్ అనుభూతిని అందించబోతుందని చిత్రబృందం చెబుతోంది. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమా రిలీజ్‌పై క్లారిటీ రావడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# స్వరరాగాల సుర సుర..

ప్రసిద్ధ దేవాలయాల్లో నిక్షిప్తమై ఉండే నేలమాళిగలు, వాటిలో దాగుండే నిధి నిక్షేపాలు, వాటి వెనుక రహస్యాలు, దైవ నిర్ణయాలు.. తదితర అంశాల కలబోతగా రూపొందుతున్న పానిండియా మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ 'నాగబంధం'. విరాట్‌కర్ణ కథానాయకుడిగా అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి కిశోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మాతలు. నభా నటేష్, ఐశ్వర్యమేనన్ కథానాయికలు. జులై 3న సినిమా విడుదల కానున్నది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమా నుంచి రెండో పాటను ఈ నెల 19న విడుదల చేయనున్నారు. 'సుర సుర' అంటూ సాగే ఈ పాటను.. సంప్రదాయ పెళ్లి సంబరాల ఆనందోత్సాహాలను ప్రతిబింబించేలా భారీ సెట్స్, గ్రాండ్ విజువల్స్‌తో రూపొందించారు. జునైద్ కుమార్ అభే సంగీతం, గణేశ్ ఆచార్య కొరియోగ్రఫీ ఈ పాటకు హైలైట్స్‌గా నిలువనున్నాయి. అనురాగ్ కులకర్ణి, కాలభైరవ, మంగ్లీ, సాహితి చాగంటి, కనకవ్వ, నల్గొండ గద్దర్ ఈ పాటను ఆలపించగా, కాసర్ల శ్యామ్ రాశారు. ఈ సినిమాకే ఈ పాట ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**